## రెండవ అధ్యాయం

# కరవు - క్షామం

# కరవు - క్షామం

అనావృష్టి, ఆహార కొరత, ఆర్థిక సంక్లిష్టత కారణాలుగా సమాజం వెనుకబడి పోవడం, ఆహారాన్వేషణకు ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసపోవడం, పశుగ్రాసం లేక పశు సంపద క్షీణించి పోవడం మొదలైనవి ఒక ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా నిర్ణయించే అంశాలు.

క్షామం, కాటకం కరవుకు సమానార్థక పదాలు. సాధారణంగా మనుషులకు, పశువులకు ఏర్పడే ఆహారపు కొరతనే కరవు అనవచ్చు. ఆహార కొరత ఏర్పడినపుడు ధరలు పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం కూడా కరవుకు చెందిన అంశాలే. ఇవన్నీ అనావృష్టి కల్గించిన కరవు పరిస్థితులు. అతివృష్టి అది కల్గించే పంట నష్టం, ఎక్కువ నీరు నిలువ ఉండడం వల్ల కలిగే అంటువ్యాధులు, వైద్య సదుపాయాలు లేకపోవడం మొదలైనవి కూడా సమాజంలో కరవును కలిగించే పరిస్థితులే. పైన వివరించిన విషయాలన్నీ కరవును నిర్వచించడానికి పనికివచ్చే మౌళికాంశాలు.

ఆంగ్లంలో కరవును Famine, Drought అనే పదాలు తెలియజేస్తాయి. ఆ పదాలకు ఆంగ్ల నిఘంటువు "The Random House Dictionary of the English Language" ఇచ్చిన వివరణలు ఇవి :

**Famine :** Extreme and General Scarcity of Food; Extreme hunger; Starvation.

**Drought :** An extended period of dry weather; especially Injurest of crops, An Extended shortage laking ralin[1].

ఆహార కొరత, మితిమీరిన ఆకలి 'Famine' లక్షణాలైతే పంటకు హానికరమైన పొడి వాతావరణం ఎక్కువ కాలం కొనసాగడం, చాలా కాలం వర్షాలు లేకుండా పోవడం 'Drought' లక్షణాలు.

## 2.1 కరవు - అర్థం

కరవు అనే మాటకు ముందుగా ఏయే అర్థాలున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

### 2.1.1. నిఘంటువుల్లో కరవు

నిఘంటువుల్లో కరవుకు క్రింది అర్థాలు కనబడుతున్నాయి.

| | | |
|---|---|---|
| కరవు | = | గర్భము, గర్భస్థ పిండము[2] |
| కరవు | = | పోతపోసెడి అచ్చు[3] |
| కరవుబోయు | = | అచ్చులో పోయు, విగ్రహం చేయు[4] |
| Famine | = | కరవు, కాటకము, దుర్భిక్షము[5] |

ఈ విధంగా వివిధ నిఘంటువుల్లో కరవు అనే మాటకి భిన్న అర్థాలు కనబడుతున్నాయి.

### 2.1.2. సాహిత్యంలో కరవు

కరవు అనే మాట కాలక్రమంలో భిన్న అర్థాలను సంతరించుకున్నట్లు తెలుస్తుంది. ఆంధ్ర మహాభారతంలో, కుమార సంభవంలో, ఉత్తర హరివంశంలో, ఆముక్త మాల్యదలో కరవు పదాన్ని పోతపోసెడి అచ్చు, పోతపోసిన బొమ్మ, మూస అనే అర్థంలో వాడినట్లు

తెలుస్తుంది. అయితే ధూర్జటి తన శ్రీకాళహస్తీశ్వర శతకంలో కరవును పైవాటికి భిన్నమైన అర్థంలో వాడిట్లు కనబడుతుంది.

"నీకున్ మాంసము వాంఛ యేని కరవా? నీచేత లేదుండగా
జోకైనట్టి కుఠారముండననలజ్యోతుండ నీరుండగా
పాకంబొప్పఘటించి చేతి పునుకున్ భక్షింప కాబోయ
చేకొంటెంగిలి మాంసమిట్లు తగునా శ్రీకాళహస్తీశ్వరా![6]

పై పద్యంలో కరవా అనే పదం కొరత అనే అర్థంలో వాడినట్లు తెలుస్తోంది. ఓ ఈశ్వరా నీకు మాంసాల మీద కోరిక ఉంటే నీకు కొరత యేమి? అని చెప్పిన సందర్భంలో ఈ పదాన్ని ధూర్జటి ప్రయోగించాడు.

శ్రీనాథుడు భీమేశ్వర పురాణంలో కరవు పదాన్ని ప్రయోగించాడు.

"శ్రీ విశ్వేశ్వర దేవదేవుని కృపాశ్రీచే దివోదాసుబా
విశ్రాంత బలంబు చేత ధన ధాన్యాయ ప్రజావృద్ధినొ
ప్పై విశ్రాపము కల్గి సుస్థిర తరంబై యుండి భాసిల్లగా
నీ వారణాసిలోన భిక్షకఱవయ్యెం జూడు మీకుంభ"[7]

ఈ పద్యంలో కరవు అనే మాట లేమి అనే అర్థంలో శ్రీనాథుడు ప్రయోగించాడు. శ్రీ విశ్వనాథుని కృపచే, దివోదాసు ధర్మ పాలనచే ఎంతో ప్రసిద్ధి పొందిన కాశీపట్టణంలో భిక్ష లభించలేదు కదయ్యా! ఎంత విచిత్రమయ్యిందో చూడండి అని చెప్పిన సందర్భంలో ఈ కరవు పదాన్ని భిక్ష దొరకడం లేదు అనే అర్థంలో ప్రయోగించాడు. కాశీఖండంలో కూడా కరవు తీవ్రత గురించి శ్రీనాథుడు వివరించాడు.

"సంతతము తాను సృజియించు జంతుకోటి
కరవు పాల్పడి మోములు కాళ్ళు వాచి
వండగా దిన్న బూరెల వరుస నడగ
బ్రయసి దిటదప్పి నివ్వెరపడియె ధాత"[8]

పై విధంగా కరువు పదాన్ని ధూర్జటి, శ్రీనాథుడు వంటి కవులు తమ రచనల్లో ప్రయోగించారు.

## 2.2. కరవు - నిర్వచనం

భాషా శాస్త్రం ప్రకారం కరవు, కాటకము, క్షామము అంటే ఆకలి. ఈ ఆకలిని తట్టుకోవడం కష్టం. అలాగే దాన్ని నిర్వచించడం కూడా చాలా కష్టం. ఆంగ్లంలోని Famine, Drought అనే పదాలకు సమానార్థక పదంగా తెలుగులో కరవు అనే మాటను వాడుతున్నాం. అయితే ఈ Famine, Drought (కరవు-క్షామము)ల మధ్య సూక్ష్మభేదం లేకపోలేదు. సాధారణంగా కరవు అంటే ఏదైనా ఒక ప్రాంతంలోని ప్రజలు వర్షాభావం వల్ల, అధిక వర్షాల వల్ల రోగాల మూలంగా ఆకలివాత పడినట్లయితే ఆ ప్రాంతాన్ని కరవు ప్రాంతం అంటాం. ఆ రకమైన పరిస్థితి యేళ్ళకొద్దీ కొనసాగినట్లయితే దానిని క్షామం అంటాం. ఈ కరవు, క్షామం మాటల్ని మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి కొన్ని నిర్వచనాలు పరిశీలించాలి. అయితే కరవు, క్షామాలకు సంబంధించిన నిర్వచనాలు తెలుగులో తక్కువ. ఆంగ్లంలో ఈ మాటల్ని ఎలా నిర్వచించారో పరిశీలిద్దాం. "Drought is a situation occuring in a subdivision in a year when the annual rainfall is lessthan 75% of the normal"[9] దీని అర్థం ఏమిటంటే

ఒక సాంవత్సరిక వర్షపాతం 75 శాతం మామూలుకన్నా తక్కువగా ఉంటే ఆ స్థితిని క్షామం అంటారు.

ఎస్.ఎస్. కులకర్ణి కరవు అంటే "Extreme and General Scarcity of food"[10] అన్నారు. దీన్నిబట్టి కరవు అంటే ఆహారపు కొరత అని తెలుసుకోవచ్చు.

'చాంబర్స్ ఎన్‌సైక్లోపీడియా' కరవును క్రిందివిధంగా నిర్వచించింది. "A lack of food over a large geographical area sufficiently long and sever to cause wide spread discase and death from starvation"[11] ఆహారపు కొరత వల్ల, రోగాల వల్ల, ఆకలి దప్పుల మూలంగా ఏ ప్రాంత ప్రజలు అధికసంఖ్యలో చావువాత పడతారో ఆ ప్రాంతాన్ని కరవు ప్రాంతం అంటారు అని పై నిర్వచనం వలన తెలుస్తుంది.

అమెరికన్ హెరిటేజ్ డిక్షనరీలో "A long period of abnormal loud rainfall, especially one that adversely affects growing or living conditions A prolonged death or shortage"[12] అని ఉంది. చాలాకాలం అధిక వర్షాల మూలంగాకాని, వర్షాభావం వలనగాని ఒక ప్రాంతం దారుణంగా పాడై, బతకడానికి వీలులేక ఎక్కువ మరణాలు సంభవిస్తుంటే ఆ ప్రాంతాన్ని కరవు ప్రాంతం అంటారు.

www. wikipedia.com లో "A Drought (or an extreame dry periodic climate) is an extended period where water availability falls below the statistical requirements for a region. Drought is not a purely physical pgenomenon but inslead is an interplay natural water availability and human demands for water suppy.[13]

ఒక ప్రాంతంలోని గణాంకాల ప్రకారం అవసరమైన దానికంటే తక్కువ నీటి సౌకర్యం ఉన్నట్లయితే దాన్ని కరవు ప్రాంతంగా భావించవచ్చు.

ఈ నిర్వచనాలు అన్నీ గమనించిన తరువాత వర్షాభావం, అధిక వర్షాలు, యుద్ధాలు, ఉప్పెనలు, అంతఃకలహాలు, క్రిమికీటకాలు, భూగర్భ జలాలు ఇంకిపోవడం మొదలైన కారణాలు మూలంగా కరువు సంభవిస్తుందని తెలుస్తుంది. కరవుల్లో కూడా ప్రకృతి సంబంధాలు కొన్ని అయితే, మానవ సృష్టితాలు మరికొన్ని ఉన్నాయి.

## 2.3. కరవు - రకాలు

కరవులన్నీ ఒకేరకంగా ఉండవు. కరవుల్లో అనేక రకాలు ఉన్నాయి. ప్రధానంగా న్యూ ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికాలో కరవులను మూడు రకాలుగా విభజించటం జరిగింది[14].

**Permanent Drought :** "Characterizes the driest climates, the sparse vegetation is adapted to aridaty and agriculture is impossible with out conditions".

శాశ్వత కరవు అనేది పూర్తి వర్షాభావం కలిగి ఉన్న ప్రాంతంలోని బీటలు వారిన భూములను, వ్యవసాయ యోగ్యంకాని ప్రాంతాన్ని సూచిస్తుంది. ఈ కరవు వచ్చిన ప్రాంతంలో వ్యవసాయానికి అనుకూలంగా వాతావరణ పరిస్థితులు లేనందున కూరగాయ మళ్ళు వేసుకుంటారు. ఎందుకంటే వ్యవసాయం చేయడానికి వాతావరణం అనుకూలించదు.

**Seasonal Drought :** "Occurs in climats that have well defined annual rainy and dry seasons for successful agriculture, plarting must be adjusted so that crops develop during the rainy season".

రుతువుల్లో వచ్చే కరవు సాధారణంగా రుతువుల కాలంలో వాతావరణంలో కొన్ని మార్పులు వల్ల సంభవిస్తుంది. కొన్ని సంవత్సరాలపాటు వర్షాభావం ఏర్పడి, వ్యవసాయం కుంటుపడి భూసారం క్షీణిస్తుంది. కాబట్టి ఈ కరువు ఏర్పడిన భూముల్లో వర్షాభావానికి కూడా తట్టుకోగల పంటలను పండించాలి.

**Unpredictable Drought** : "In volves on abnormal rainfall failure it may occur almost any where but is most characteristic of humid and sub-humid climates, usually brief and irregular it often affects only a relatively small area".

అనుకోకుండా వచ్చే ఈ కరవు అసందర్భోచితంగా అంచనాలకు మించి అతివృష్టి, అనావృష్టి వల్ల సంభవిస్తుంది. ఇది అన్నివేళలా అన్నిచోట్ల సంభవించే అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా తేమ కలిగిన ప్రాంతాల్లోనూ, పాక్షికార్ద్రత గలిగిన వాతావరణ ప్రాంతంలో ఈ కరవు వస్తుంది.

వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల కరువులు వస్తాయి. పై విభజన ఆ దృష్టితోనే శాశ్వత కరువు, రుతువుల్లో వచ్చే కరువు, అంచనాలకు అందని కరువు అని విభజించడం జరిగింది.

భారతదేశంలో భాగమైన ఆంధ్రదేశం అందులో ఒక ప్రాంతమైన రాయలసీమలో సంభవించిన కరవులకు ఆయా సందర్భాన్నిబట్టి ఆయా కరవులకు భిన్నమైన పేర్లు వచ్చాయి. వాటిలో ధాతుకరవు (1876-78), గంజి కరవు (1951-53), డొక్కల కరవు, వలస కరవు, ముష్టి కరవు పేర్కొనదగినవి. ఈ కరవుల్లో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగింది.

## 2.4. కరవు - కారణాలు

కరవు రావడానికి అనేక కారణాలు ఉంటాయి. అయితే ప్రధానంగా కరవులకు రెండు కారణాలు కన్పిస్తాయి. అవి -

1. ప్రకృతి కారణాలు (Natural Causes)
2. మానవులచేత సృష్టించబడే (కృత్రిమ) కారణాలు (Artificial Causes)

ప్రకృతిలో వచ్చే కొన్ని మార్పులను ప్రకృతి కారణాలుగా పరిగణించవచ్చు. వీటినే ప్రకృతి వైపరీత్యాలు అని కూడా అంటారు. కరవు రావడానికి గల ప్రకృతి కారణాలను "Natural Causes include droughts, floods, earth quakes, unseasonable cold weather, plant disease, attack of locusts etc.,[15] మొదలైనవాటి కారణంగా కరవులు సంభవిస్తాయి. అంటే వర్షాలు లేకపోవడం, భూకంపాలు రావడం, వరదలు రావడం, ఉప్పెనలు రావడం, చీడపురుగులు పంటల మీద పడడం మొదలైన కారణాల వల్ల కరవులు వస్తాయి. ఒక ప్రాంతంలో ఇలాంటివి రావడం వలన కరవు వస్తుందని చెప్పడానికి 2004 డిసెంబరు 25వ తేదీన సంభవించిన సునామి అందుకు ప్రబల ఉదాహరణ.

ఇవే కాకుండా మానవులు చేసే వివిధ రకాల కాలుష్యాలవల్ల కూడా కరవులు సంభవిస్తాయి. పూర్వం యంత్రాలు, ఇతర సౌకర్యాలు లేనందువల్ల కాలుష్యం తక్కువగా ఉండేది. కాని భారత దేశంలో సంభవించిన యుద్ధాల వల్ల కూడా కరవులు అధికమయ్యాయి. యుద్ధకాలంలో సైనికులు ఆ ప్రాంతంలో సస్యశ్యామలంగా పండిన పంటను ధ్వంసం చేయడం వల్ల ప్రజలకు ఆహారపు కొరత ఏర్పడి చివరకు కరవు ఏర్పడే పరిస్థితి కలుగుతుంది. ఈ

విషయాన్ని ఎస్.ఎస్. కులకర్ణి రాసిన "Famines droughts and scarcities in India" అనే పుస్తకంలో Jaswantra Halkar, Peshawa Bajirao-II ల మధ్యయుగం గురించి ఈ క్రింది విధంగా చెప్పారు.

"In Bombay province famine of 1804 was an out come of a war between Halkar and Pheshwa during that year monsoon was favourable and crop condition was entirely satisfactory. Halkar attacked Pesnwa region with a large army of 1 to 1½ lakhs his army and pencharies looted whole of villages on the way" [16] అంటే 1804లో బొంబాయి ప్రాంతంలో వచ్చిన కరవుకు కారణం Halkar, Bajirao-II ల మధ్య జరిగిన యుద్ధం అని దీనివల్ల తెలుస్తుంది. Bajirao-II ప్రాంతంపై Halkar లక్ష నుంచి లక్షన్నర సైన్యంలో దండెత్తాడు. ఆ సమయంలో Halkar సైన్యం ఆ ప్రాంతంలో సస్యశ్యామలంగా పండిన పంటలను ధ్వంసం చేసిరు. ఈ కారణాల వలన ఆ ప్రాంతంలో కరవు ఏర్పడింది.

ఇద్దరు రాజుల మధ్య జరిగిన యుద్ధం మూలంగా కరవు వస్తుందని దీన్నిబట్టి తెలుస్తుంది. వాతావరణ కాలుష్యం వలన, వర్షాలు రాకపోవటం మూలంగా కరవులు వస్తుంటాయి. దీనికి 2004లో వచ్చిన వర్షాభావ పరిస్థితిని ఉదాహరణగా చెప్పవచ్చు. 2004లో వర్షాలు రాకపోవడం వలన శాస్త్రవేత్తలు మేఘమథనం చేసి వర్షాలు కురిసేలా చేయటం జరిగింది. కాని ఇది అన్ని ప్రాంతాలకు వర్తించలేదు. ఈవిధంగా వర్షాలు రాకపోవడానికి కాలుష్యం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.

కరవులకు ప్రకృతి కారణాలు, మానవుల చేత సృష్టించబడే (కృత్రిమ) కారణాలే కాకుండా ఫంగస్ కూడా ఒక కారణంగా భావించవచ్చు. www.geocities.com "The Irish potato

famine set 1845 Irish paper reported fungus was the cause"[11] అని వివరించింది. అంటే 1845లో వచ్చిన Irish Potato కరవుకు 'ఫంగస్' అంటే 'బూజు' ఒక కారణం అని Irish Paper report వల్ల తెలుస్తుంది. ఈరకంగా కరవులకు ప్రకృతి కారణాలు, మానవుల చేత సృష్టించబడే కారణాలతోపాటు, బూజు కూడా ఒక కారణం.

ఏది ఏమైనప్పటికీ 'కరవు' అంటే నిలువ నీరు లేకపోవడం, కట్టుబట్ట లేకపోవడం మాత్రమే కాకుండా తినడానికి పిడికెడు మెతుకులు లేకపోవడమే అసలు సిసలైన 'కరవు'గా భావించవచ్చు. నిండు జీవితాలను నిట్టనిలువునా మృత్యుముఖంలోకి పడనెట్టే వైపరీత్యమే కరవు. తిండి గింజలకు విపరీతమయిన కొరత ఏర్పడి, కొనడానికి డబ్బులేక, డబ్బున్నా కొనడానికి ధాన్యం లేక, జన సామాన్యానికి బతుకు దుర్భరమై, చివరికి ప్రాణనష్టం సంభవించే దుస్థితే కరవు. వ్యవసాయోత్పత్తులు పడిపోవడం కరవుకు మొదటి లక్షణం. గ్రామాల్లో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థమవుతుంది. సేద్యం ఏమాత్రం లాభదాయకంగా ఉండదు. పాడిపశువులకు గ్రాసం లేక బక్క చిక్కిపోయి ఉంటాయి. దీనినే 'కరవు' అని చెప్పవచ్చు.

ఇప్పటివరకు చేసిన పరిశీలన వల్ల కరవుకు సంబంధించిన అనేక అంశాలు మనకు తెలియ వచ్చాయి. ఈ కరవు పరిస్థితిని సీమకథల్లో ఆవిష్కరించబడిన తీరుతెన్నులను పరిశీలించడం ఈ సిద్ధాంతవ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశం. అందువల్ల తరువాత అధ్యాయాల్లో తెలుగుకథ తీరు తెన్నులను గురించి విశ్లేషించుకుందాం.

# జ్ఞాపికలు


1. The Random House Dictionary of the English Language - p.p. 72, 83.
2. రవ్వా శ్రీహరి - శ్రీహరి నిఘంటువు - పు. 165.
3. జయంతి రామయ్య పంతులు - సూర్యరాయాంధ్ర నిఘంటువు - పు. 125.
4. చక్రధర రావు - 'తెలుగు వ్యుత్పత్తి కోశము' - పు. 83.
5. బ్రౌన్ - 'బ్రౌణ్య ఇంగ్లీషు' - తెలుగు నిఘంటువు - పు. 412.
6. కొంపెల్ల వెంకటరామశాస్త్రి - ధూర్జటి మహాకవి విరచిత శ్రీకాళహస్తీశ్వరశతకం - పు. 18.
7. గండవరపు లక్ష్మీ నారాయణ - శ్రీనాథ మహాకవి విరచిత 'భీమేశ్వర పురాణం' - పు. 211.
8. మల్లంపల్లి శరభేశ్వర శర్మ - శ్రీనాథ విరచిత శ్రీ కాశీఖండము - పు. 475.
9. భూమన్ - 'రాయలసీమ ముఖచిత్రం' - వ్యాససంపుటి - పు. 43.
10. S.N. Kulakarni - Famines Droughts and Scarcities in India - p.1.
11. New Chambers Encyclopedia - p. 560.
12. American Heritage Dictionay.
13. www.wikipedia.com
14. New Encyclopedia of Britanica - p. 672.
15. Kulakarni, S.N. - "Famines Droughts and Scarcities in India" - p. 13.
16. Ibid - p. 16.
19. www.geocities.com.


* * *